ప్రజాశక్తి
బుధవారం 26 జులై 2023
5
కర్నూలు

మహా పాదయాత్ర తాత్కాలిక వాయిదా

- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం బుధవారం నుండి సిపిఎం పార్టీ చేపట్టదలచిన మహా పాదయాత్ర తుఫాను కారణంగా తాత్కాలికంగా వాయిదా వేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజుల నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, మరో ఐదు రోజుల పాటు తుఫాను ఉందని వాతావరణ శాఖ తెలియజేసిందని, దానిని దృష్టిలో పెట్టుకుని మహా పాదయాత్రను వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని పాదయాత్ర నిర్వహించే తేదీని మళ్ళీ ప్రకటన ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, దళితులు, మైనార్టీలు గమనించాలన్నారు. ఈ మహా పోరాటానికి సంఘీభావం తెలియజేస్తూ అన్ని రూపాల్లో సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వారు కూడా ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

సాగుకు మోత...

- వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మోటార్లు
- జిల్లాలో సాగుతున్న సన్నాహాలు
- నగదు బదిలీపై రైతన్నల్లో ఆందోళన

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సాగుకు విద్యుత్ బిల్లుల మోత మోగనుంది. ఇప్పటి వరకూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం ఉండగా దాని స్థానంలో వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు బిగించి బిల్లులను రైతుల ఖాతాల్లో నగదు బదిలీ ద్వారా వేస్తామని ప్రభుత్వం చెబుతోంది. నంద్యాల జిల్లాల్లో సన్నాహాలు సాగుతున్నాయి. దీంతో నగదు బదిలీపై రైతన్నల్లో ఆందోళన నెలకొంది...

విద్యుత్ సంస్కరణల అమల్లో భాగంగా వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే ప్రక్రియను రాష్ట్ర ప్రయత్నం వేగవంతం చేసింది. ప్రయోగాత్మకంగా చేపట్టిన జిల్లాల్లో ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి చేసిన ప్రభుత్వం తాజాగా నంద్యాలలో జిల్లాలో మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,97,166 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. 16,500 మంది కొత్త కనెక్షన్లకు దరఖాస్తు చేసుకొన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి 2.5 ఎంయుల విద్యుత్తు వినియోగం అవుతోంది. పంటల సాగు సమయంలో నిత్యం 3.8-4.5 ఎంయు వరకు అవసరం అవుతోంది. యూనిట్‌కు రూ.6.59 చొప్పున ప్రతి నెలా ఉమ్మడి జిల్లాలో రూ.75.18 కోట్లు వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్తు బిల్లులు ప్రభుత్వం పంపిణీ సంస్థలకు అందిస్తోంది. ఇకపై వ్యవసాయ మోటర్లకు విద్యుత్ మీటర్లు బిగించి వాటికి వచ్చే బిల్లులను రైతు ఖాతాలో జమ చేస్తామని చెబుతోంది. దీనిలో భాగంగా ఇప్పటికే 1.97 లక్షల కనెక్షన్ల రైతుల దగ్గరకు వెళ్లి అంగీకార పత్రంలో సంతకం చేయించుకుని ఆధార్, పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్సులను తీసుకున్నారు. మీటర్లు బిగించిన అనంతరం ఏజెన్సీ ద్వారా విద్యుత్ వినియోగానికి సంబంధించి మీటర్లు రీడింగ్ నమోదు చేసి బిల్లులు రైతులకు అందిస్తారు. ఈ మోటర్ల నగదు బదిలీతో ఇప్పటి వరకు ఉన్న వ్యవసాయ మోటర్లకు ఉచిత విద్యుత్ అటకెక్కుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వివిధ రకాల మెట్ట పంటలతోపాటు కాలువల ద్వారా సాగుకు సకాలంలో నీరు అందని ఖరీఫ్, రబీ వరి మాగాణులకు మోటర్ల ద్వారానే రైతులు నీరు అందిస్తారు. ఆయిల్ ఇంజన్లు లాంటివి ఉపయోగించి నీటి తడులు ఇవ్వాలంటే డీజిల్, ఇంజన్ బాడుగకు తెచ్చుకుని రూ.వేల ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఉచితంగా విద్యుత్ అందిస్తుండటంతో పంట తడులకు నీరు అందించడానికి రైతులకు వెసులుబాటుగా ఉంది. వచ్చిన బిల్లు మొత్తాన్ని రైతు ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

మళ్లీ మంగళమేనా?

ఇప్పటి వరకు జరిగిన నగదు బదిలీ వ్యవహారాలను పరిశీలిస్తే భవిష్యత్లో ఉచిత విద్యుత్తుకు మంగళం పాడేందుకే వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడతానికి ప్రభుత్వం పూనుకుందునే ఆరోపణలు వినవస్తున్నాయి. "బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ముందుగా చెల్లించండి తర్వాత వడ్డీ రాయితీలు రైతు బ్యాంకుఖాతాల్లో జమ చేస్తాం. పూర్తిగా చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుక్కొండి తర్వాత వినియోగదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తాం." ఇలా చెప్పిన ప్రభుత్వాలు తర్వాత పూర్తి స్థాయిలో చెల్లించకుండా ఆరకొరగానే చెల్లింపులు చేస్తున్నాయి. సిలెండర్ సబ్సీడీ కేవలం రూ.41కి పడిపోయింది. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని చూస్తే వ్యవసాయ విద్యుత్తుకు చెల్లించే రాయితీకి భవిష్యత్లో కోతలు పెట్టే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎడతెరపిలేని వాన

- జిల్లాలోని 16 మండలాల్లో తేలికపాటి వర్షం
- ఇలాగే కొనసాగితే మొలకలు రావు - రైతుల ఆందోళన

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఎడతెరపిలేని వాన కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకూ జల్లులతో కూడిన వర్షం పడింది. కర్నూలు జిల్లాలోని 26 మండలాలకు గాను 16 మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. అత్యధికంగా కర్నూలు రూరల్ మండలంలో 8.6 మిల్లీమీటర్లు, అత్యల్పంగా మద్దికెరలో 0.4 మిల్లీమీటర్ల వర్షపాతం, జిల్లా సరాసరిన 2.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్నూలు నగరంలో మధ్యాహ్నం కాసేపు తెరపి ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ జోరు వాన మొదలైంది. సాయంత్రం జోరు వాన కురిసింది. వర్షం దాటికి కర్నూలు నగరంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధాన కూడళ్లలో నీళ్లు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాజ్ విహార్ కూడలి, బళ్లారి చౌరస్తా, ఓల్డ్ టౌన్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, చెన్నమ్మ సర్కిల్, కృష్ణా నగర్ ప్రాంతాల్లో నీరు చేరడంతో కాలువలు పొంగి పొర్లాయి. ఎడతెరపి లేకుండా ఇలాగే వర్షం కొనసాగితే ఇటీవల విత్తిన పత్తి పంట మొలకలు రాకుండా పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మణిపూర్ మారణహోమాన్ని ఆపండి

- జిల్లా పరిషత్ గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపిన పౌర సమాజం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

మణిపూర్ రాష్ట్రంలో విధ్వంసకరమైన, అనాగరిక, అరాచకం సృష్టిస్తున్న మానవ మగాల పట్ల కేంద్ర ప్రభుత్వం, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రేమ ఎందుకని ప్రజా సంఘాల నాయకులు ఘాటుగా విమర్శించారు. మంగళవారం కర్నూలు జిల్లా పరిషత్ వద్ద గాంధీ విగ్రహం ముందు దళిత, గిరిజన, మహిళ, విద్యార్థి, కార్మిక, రైతు ప్రజా సంఘాలు, సంస్థలు ఐక్యమై కర్నూలు పౌర సమాజంగా మణిపూర్ ఘటనలపై తమ నిరసనల గలాన్ని ఐక్యంగా వినిపించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఇరిగినేని పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి నిర్మల, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అలివేలు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు చిన్న రామాంజనేయులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు మద్దిలేటి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, సుంకన్న, ఆర్లప్ప, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు ప్రసాద్ శర్మ, వెంకట్, ఆర్‌విఎస్ జిల్లా కార్యదర్శి గురు శేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, పిడిఎస్‌యు నగర నాయకులు గోవర్ధన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, జెవివి జిల్లా నాయకులు రమాదేవి, కెసిసి నాయకులు ఉమాదేవి మాట్లాడారు. మత ఉన్మాదంతో పేట్రేగిపోతున్న కేంద్ర ప్రభుత్వం, తన భౌతిక చర్యను మణిపూర్ రాష్ట్రంలో కొనసాగిస్తోందనివిమర్శించారు. గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో హింస కొనసాగుతున్నా నిచ్చేస్టులుగా చూస్తూ కూర్చున్న కేంద్ర , ఆ రాష్ట్ర ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత అన్నారు. మెజారిటీ మతాన్ని స్వార్థ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం ఉపయోగించుకుని మైనారిటీ మతాలను బలిపశువులుగా మారుస్తోందన్నారు. 16 సంవత్సరాల మైనర్ బాలిక నుండి 70 సంవత్సరాల ముదుసలి వరకు హత్యలకు, అత్యాచారాలకు గురవుతున్నారన్నారు. వందల సంఖ్యలో మహిళలను బట్టలిప్పి రోడ్లపై తిప్పి అత్యాచారాలు చేస్తున్నారన్నారు. దళిత, గిరిజన, మైనారిటీలను ఊచకోత కోస్తూ విధ్వంసం సష్టిస్తున్న ఈ విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలని, మణిపూర్ బాధితులకు సంఘీభావంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్, న్యూ సిటీ కార్యదర్శి రాముడు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ నరసింహా, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శిరాజు, సోషల్ మీడియా ఫర్ సొసైటీ నాయకులు ఎల్లా గౌడ్, స్కావెంజర్స్ కార్మిక హక్కుల పోరాట సంఘం జిల్లా కన్వీనర్ గురుస్వామి, కెవిపిఎస్ మహిళ నాయకురాలు విజయమ్మ, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు రియాజ్, వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు సాయిబాబా, గోపాల్, రామకష్ణ, వ్యకాసం జిల్లా నాయకులు వెంకట రాముడు ఎస్ఎఫ్ఐ నగర నాయకులు సాయి, అమర్, యోగి పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న వివిధ ప్రజాసంఘాల నాయకులు

వ్యాధి నిరోధక టీకాలు వేయాలి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని 0-5 యేళ్లలోపు పిల్లలను , గర్భిణీలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించడమే జాతీయ 'ఆరోగ్య మిషన్' ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమం ముఖ్య లక్ష్యం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమాన్ని వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బందితో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని 0-5 సంవత్సరాల లోపల పిల్లలను , గర్భిణీలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఆశా వర్కర్లతో పిహెచ్‌సి కేంద్రాల్లో నిర్వహిస్తున్న సర్వే ఈరోజు పూర్తవుతుందని, పూర్తయిన తర్వాత టీకాలు వేయని 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి టీకాలు వేయడానికి చర్యలు తీసుకుంటామని సర్వేలియన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎటువంటి వ్యాక్సిన్లు వేస్తున్నారు ఏ ఏ వ్యాక్సిన్లు ఎన్ని కావాలి అనే అంచనా వేశారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. 98 శాతం సర్వే పూర్తి అయిందని ఈరోజు ఏ వ్యాక్సిన్ లు ఎన్ని కావాలనే దాని మీద నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్‌కు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 12 వరకు మొదటి విడతగా, సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు రెండో విడతగా, అక్టోబర్ 9 నుంచి 14 వరకు మూడో విడత మొత్తం మూడు విడతలో ఉధృత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రొటీన్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి 0-2 సంవత్సరంలో టీకాలు తప్పిపోయిన పిల్లలకు,2-5 సంవత్సరంలోపల బూస్టర్ వేసుకొని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి 2023 కి మీజిల్స్, రుబెల్లా లేని జిల్లా , రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంగా పని చేయాని కలెక్టర్ సూచించారు.డిఎంహెచ్ఒ డాక్టర్ రామగిడ్డయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ప్రవీణ్ కుమార్, సర్వేలియన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని పాల్గొన్నారు.

రక్తహీనత రోగులకు మెరుగైన వైద్యం : ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా రక్తపోటు, డయాబెటిస్, రక్త హీనతతో ఉన్న రోగులకు అలసత్వం వహించకుండా సరైన సమయంలో వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యాధికారులను కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ వైద్య అంశాలపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రిలో చేరి డిశ్చార్జ్ అయిన రోగుల నుంచి ఎఎన్ఎంలు ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ తీసుకోవడంలో 96 శాతం పురోగతిలో ఇంకా ఎంత కాలం ఉంటారని, వంద శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 83,89 శాతం మాత్రమే సాధించిన పిహెచ్‌సిల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒను ఆదేశించారు. ఎన్‌సిడి సర్వేలో భాగంగా లోయెస్ట్ పెర్ఫార్మెన్స్ సాధించిన డాక్టర్ల జీతభత్యాలు ఆపేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన అనుమానిత కేసులకు చికిత్స అందించడంలో వచ్చే వారం నాటికి ఏ మండలం కూడా 90 శాతం కంటే తక్కువ ఉండకూడదని వైద్యాధికారులను ఆదేశించారు. ఎన్‌సిడి సర్వేలో అనుమానిత కేసులైన గుర్తించిన వారికి ఫ్యామిలీ డాక్టర్ విధానంలో మందులు ఇవ్వడానికి కూడా ఆలస్యం చేస్తే ఎలా అని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం బాగా ఇస్తారనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించాలని కలెక్టర్ సూచించారు. లెప్రసీ కేసులకు గాను 82 శాతం సర్వే పూర్తయిందని 68 లెప్రసీ కేసులను గుర్తించామని మళ్లీ నాలుగు టీములుగా ఏర్పడి ఫోకస్ సర్వే నిర్వహించి ఆ 68 కేసులకు కాంటాక్టులో ఉన్న వారిని మరోసారి పరీక్షిస్తామని లెప్రసీ, టీబి అధికారి ఎల్.భాస్కర్ వివరించారు. డిఎంహెచ్ఒ డాక్టర్ రామగిడ్డయ్య, జిజిహెచ్ సూపరింటెండెంట్ నరేంద్ర నాథ్ రెడ్డి, డిసిహెచ్ ఎస్ శ్రీనివాసరావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ రఘు, టీబి అధికారి ఎల్.భాస్కర్ పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధి లక్ష్యం

కర్నూలు హాస్పిటల్ : ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి పలు జిల్లాలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలనే సదుద్దేశంతో పిఎంఎఫ్ఎంఇ (ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజ్ స్కీం), ఎపిఎఫ్‌పిఎస్ (ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ) ద్వారా ఏర్పాటు చేసిన వెజిటేబుల్ సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. కల్లూరు మండలం తడకనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, గ్రామ సర్పంచి షహేరబీ, జెడ్పీటీసీ ఎ.ప్రభాకర్ రెడ్డి, కల్లూరు ఎంపిపి బోయ శారద, ఎపిఎంఐపి పిడి ఉమాదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

అర్హులందరికీ పథకాలు : మేయర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ బివై. రామయ్య ఆదేశించారు. బుధవారం నుంచి 19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మేయర్ తన క్యాంపు కార్యాలయంలో 19వ వార్డుకు సంబంధించిన మున్సిపల్, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బుధవారం నుంచి 19వ వార్డులో 47వ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరంగా 19వ వార్డుకు చాలా ప్రాధాన్యత ఇచ్చామని, రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పార్కులు, స్టేడియం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే 6 సచివాలయ పరిధులలో జగనన్న సురక్ష కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయని చెప్పారు. ప్రజలు ఎవరైనా సమస్యలు చెబితే వాటిని గంటల వ్యవధిలోనే పరిష్కారించాలని, అందుకు తగ్గ సహకారం తాను అందిస్తానని అన్నారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, డిఇఇ రవిప్రకాష్ నాయుడు, ఎఇలు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

ప్రజాశక్తి-కర్నూల్ కలెక్టరేట్

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్ఎఫ్,ఎఐఎస్ఎ,టిఎన్ఎస్ఎఫ్,ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ కర్నూలులో సంపూర్ణంగా కొనసాగిందని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇ.శ్రీరాములు గౌడ్, ఎఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు జనార్ధన్ లు తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యాసంస్థల బంద్ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగం మరింత అజ్ఞానంలోకి నెట్టబడిందని అన్నారు. అధికారంలోకి రాకముందు విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని అనేక మాయ మాటలు చెప్పి,నేడు విద్యార్థులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఎత్తివేసి, విద్యార్థుల కడుపులు మాడ్చారని అన్నారు. గతంలో ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందజేస్తే, నేడు బయట కొని చదువులు చదవాల్సిన దుస్థితి ఏర్పరిచారని విమర్శించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి నాయకులు విజయ్, అశోక్, అనిల్, వీరాంజనేయులు, ఎఐఎస్ఎ నగర కార్యదర్శి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రయాణం సాగేనా ...!

ప్రజాశక్తి-సి బెళగల్

సిబెళ్లగల్ మండలంలోని నదితీరం వెంట గ్రామాల రోడ్లు దుర్భర స్థితికి చేరాయి. ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం విద్యార్థి బస్సు ఎదురుగా వస్తున్న ఆటోకు దారి ఇవ్వబోయి ప్రక్కకు వెళ్లి బురద గుంతలో ఇరుక్కొని పోయింది. ఆ వెంటనే తిమ్మందొడ్డికి వెళుతున్న బస్సు ఎలాగో దారి ఉంది కదా అని విద్యార్థి బస్సు దాటబోయి ప్రక్కన పైప్‌లైన్ గుంతలో ఇరుక్కొని పోయింది. ఇలా రెండు బస్సులు ఒకే చోట ఇరుక్కొని పోవడంతో రెండు బస్సులు నిలిచి పోయాయి. ఫలితంగా పలుమార్లు మరమ్మతులకు గురవుతున్న బస్సులతో విద్యార్థులు బడులకు వేళకు వెళ్లలేని స్థితి నెలకొంది. విచిత్రమేమిటంటే ఈ బస్సులు ఇరుకున్న కొద్దీ దూరంలోనే గుండ్రేవులకు వస్తున్న మరో బస్సు రోడ్ల దుస్థితి ఫలితం మరమ్మతులకు గురైంది. ఆ రోడ్డులో ఉన్నవే మూడు బస్సులు ఒకే రోజు ఒకే వేళలో కదలని పరిస్థితిలో ఉండటం ప్రయాణికులకు, వాహనదారులకు, విద్యార్థులకు ఇక్కట్లు తప్పలేదు. రోడ్ల దుస్థితిపై పాలకులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేదు.

గుంతల రోడ్డు ఇరుక్కుపోయిన ఆర్‌టిసి బస్సులు

జగనన్న సురక్షతో లబ్ధి : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరం లోని 4వ వార్డ్,10వ వార్డ్,14,15వ వార్డ్ పరిధి లోని ఉన్న 11వ24వ,34 అండ్ 37వ సచివాలయలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పలువురు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సిఎం ప్రజలకు మరింత చేరువుగా సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికలు ముందు వస్తున్నా సందర్భంగా నియోజకవర్గం లోని కొందరు ఏనాడూ లేని విధంగా నాటకాలు చేస్తున్నారని అన్నారు. మా భవిష్యత్తు గ్యారెంటీ మీ భవిష్యత్తు గ్యారంటీ అనే నినాదాలతో ప్రజల్లో వస్తున్న వారికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేటర్లు వార్డ్ ఇంచార్జిలు, స్పెషల్ ఆఫీసర్, సచివాలయం సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు...

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధించాలి : సిపిఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో మణిపూర్ హింసను వ్యతిరేకిస్తూ ధర్నా చేపట్టారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కె. రామాంజనేయులు, రసూల్ మాట్లాడుతూ మణిపూర్ కేంద్ర ప్రభుత్వంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా ఏమాత్రం ఆ రాష్ట్రాల గురించి గానీ అక్కడున్న పరిస్థితులపై మాట్లాడకుండా విదేశీ పర్యటనలో బిజీగా ఉన్నారన్నారు. ప్రధానికి ఇది అని తగునా అని అన్నారు. తక్షణమే మణిపూర్ రాష్ట్ర సీఎంను తొలగించాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలన్నారు. మహిళలను రేప్ చేసి ఊరేగించిన మానవ మృగాలను తక్షణమే ఉరి తీయాలన్నారు. సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి తదితరు పాల్గొన్నారు.

మణిపూర్ సిఎం రాజీ నామ చేయాలి

ప్రజాశక్తి-కోడుమూరు: మణిపూర్ లో జరిగిన దమనకాండకు బాధ్యత వహించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి సిపిఐ,సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.మణిపూర్‌లో జరిగిన హింసాకాండకు నిరసనగా కోడుమూరులో సిపిఐ, సిపిఎంలు ఆధ్వర్యంలో కోట్ల సర్కిల్‌లో ధర్నా చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రాముడు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు సిపిఎం మండల కార్యదర్శి గఫూర్‌మియా ,సిపిఐ మండల కార్యదర్శి బి రాజు మాట్లాడారు. మణిపూర్లో మూడు నాలుగు నెలల నుండి ఒక వర్గంపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. ఆ దాడులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు . మణిపూర్లో జరుగుతున్న హింసకు , ప్రధాని మోడీ, అమిత్‌షా బాధ్యత వహించాలన్నారు.

గుండె పోటుతో వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం పెండేకల్లు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రమణారెడ్డి (43) మంగళవారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కె. శ్రీదేవి, తుగ్గలి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమణారెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రమణారెడ్డి కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, వైసిపి వింగ్ జిల్లా కార్యదర్శి తుగ్గలి మోహన్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు నగేష్ యాదవ్, సొసైటీ చైర్మన్లు అట్లా గోపాల్ రెడ్డి, విజయలక్ష్మి, నాయకులు రమణారెడ్డి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

టిడిపి నాయకులకు బిటి నాయుడు సూచన

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

రానున్న ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పార్టీ అనుబంధ కమిటీలు పనిచేయాలని టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా టిడిపి అనుభంధ కమిటీల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శుల సమావేశం జిల్లా పార్టీ కార్యాలయం, కర్నూలులో పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బి.టి.నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. బిటి.నాయుడు, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు తెలుగుదేశంపార్టీ ఇన్చార్జీ ఆకెపోగు ప్రభాకర్, పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె. భూపాల్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగేళ్లుగా కొనసాగుతున్న వైసిపి. దుష్ట పాలనను అంతమొందించేందుకు టిడిపి, అనుభంద కమిటీలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిష్టతో పని చేయాలన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని ప్రజల మద్దతను కూడగట్టాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ఇప్పటి నుండే కష్టపడి పనిచేయాలన్నారు. టిడిపి సుమారు 15 అనుభంద విభాగాల కమిటీలు పార్లమెంట్ స్థాయిలో ఇప్పటికే చేశామన్నారు. నియోజకవర్గం స్థాయిలో కొన్ని అనుభంద విభాగాలు పూర్తి అయ్యాయ చెప్పారు. నియోజకవర్గ, మండలస్థాయి కమిటీలన్నీ పూర్తి చేసేలా కృసి చేయాలన్నారు.

మాట్లాడుతున్న బిటి నాయుడు

తుంగభద్రకు కొనసాగుతున్న వరద

ప్రజాశక్తి-హోళగుంద

కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ, చిత్రదుర్గ, బెళగావి, చిక్కమంగళూరు, తదితర ప్రాంతాల్లో గత వారం రోజులుగా అధిక వర్షాలు కురుస్తుండటంతో తుంగభద్ర డ్యాంకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. రోజుకు 72,489 క్యూసెక్కుల నీరు తుంగభద్రలోకి వచ్చి చేరుతున్నాయి. జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా ప్రస్తుతం 31.658 టిఎంసిల నీటి నిల్వ ఉంది. జలాశయ గరిష్ట నీటి మట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 1606.78గా ఉంది. గత రెండు నెలలుగా వర్షాలు లేక డ్యాం కు వరద నీరు రాకపోవడంతో ఈ ఏడాది ఎల్‌ఎల్‌సీ కాల్వ కింద సాగు ప్రశ్నార్థకమే అనుకున్న అన్నదాతలకు ప్రస్తుతం తుంగభద్ర డాం వరద నీరు వచ్చి చేరతుండడంతో అన్నదాతలు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈనెల 28న హెచ్‌ఎల్‌సికి, 29న ఎల్‌ఎల్‌సికి టీబీ డ్యాం నుండి నీటిని విడుదల చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గత ఏడాది జూలై 23న తుంగభద్ర డ్యామ్‌లో 104 టీఎంసీల నీటి నిల్వ ఉండేది.

లక్ష ఎకరాల్లో సాగు : ఎల్‌ఎల్‌సి కాల్వ కింద కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల్లో వరి, మిరప, పత్తి పంటల సాగు లక్ష ఎకరాల్లో జరుగుతుంది. ప్రస్తుతం రైతులు వరి నారు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటి వరకూ మంచి వర్షాలు కురవకపోవడంతో తుంగభద్ర డ్యామ్‌లో నీరు లేక ఆందోళన చెందిన రైతన్నలకు ప్రస్తుతం తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద పెరుగుతుండడంతో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి.

'తుంగభద్ర'పై మేళిగనూరు వద్ద
వరద కాలువ నిర్మించాలి

- సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య

ప్రజాశక్తి - కౌతాళం

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించి, జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి తాగు, సాగునీరు అందించాలని సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య, మండల కన్వీనర్ ఈరన్న డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో పాడైపోయిన రోడ్లు, తాగునీరు, పంటల బీమా, విద్య, వైద్యం మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. మండలంలో సిపిఎంగా రెండురోజులు జీపుజాతా నిర్వహించగా రైతులు, ప్రజలు అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. మండలంలో ప్రతేడాది కరువు, అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు నష్టపోతున్నారని చెప్పారు. నష్టాన్ని భరించడానికి రైతులు, సామాన్యులు బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారించడానికి, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ, ఆదోని ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే వరద కాలువ నిర్మించాలని కోరారు. 31న కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. సిపిఎ నాయకులు ఉల్లిగయ్య, వెంకటేష్, సత్యప్ప, నరసప్ప, గాదిలింగ, వలీ, లక్ష్మన్న పాల్గొన్నారు.

'మొహర్రం'లో గొడవలు సృష్టిస్తే చర్యలు

- సిఐ శ్రీనివాసులు

ప్రజాశక్తి - మంత్రాలయం : మొహర్రం వేడుకల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే చర్యలు తప్పవని సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం సిఐ కార్యాలయంలో ముస్లింలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కులమతాలకు అతీతంగా మొహర్రం వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న మంత్రాలయంలో అందరూ కలిసి కట్టుగా పండగలను జరుపుకోవాలని కోరారు. ఎలాంటి గొడవలూ జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. చిన్న, చిన్న సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మద్యం తాగి అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో మొహర్రం పండగను జరుపుకోవాలని తెలిపారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా టిడిపి

- ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ

చిప్పగిరి : బడుగు, బలహీన వర్గాలకు నిరంతరం అండగా ఉన్నది టిడిపి మాత్రమేనని ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ తెలిపారు. దౌల్తాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త జగన్ మే 15న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. టిడిపి సభ్యత్వం పొందిన ఆయనకు పార్టీ అండగా ఉండాలని కర్నూలులోని కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి నివాసంలో మృతుడు జగన్ భార్యకు కోట్ల సుజాతమ్మ చేతుల మీదుగా మంగళవారం రూ.2 లక్షలు అందజేసినట్లు దౌల్తాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు హరినాథ్ తెలిపారు. రాముడు, అంజి, లక్ష్మన్న పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో ఆలూరు

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు నియోజకవర్గ కేంద్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. మంగళవారం రూ అర్బన్, మండల పరిషత్ నిధులు రూ.68 లక్షలతో నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రూ అర్బన్ నిధులు రూ.80 లక్షలతో భవన సముదాయాన్ని ఎంపిపి రంగమ్మతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేదవతి రిజర్వాయర్ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆలూరు నుంచి ఎల్లార్తి వరకు డబుల్ లైన్ బిటి రోడ్డుకు రూ.2.50 కోట్ల నిధులతో త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఆలూరు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.3.50 కోట్ల నిధులతో త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం సచివాలయం-1 సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చి అవినీతికి, వివక్షతకు తావివ్వకుండా పరిపాలన ప్రజలకు చేరువ చేసిందని తెలిపారు. సచివాలయం-1 పరిధిలో కొట్టాల గేరి, కోటవీధిలో 'గడపగడపకు'లో పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, శ్రీనివాసులు, మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, జడ్‌పిటిసి ఏరూరు చంద్రశేఖర్, వైస్ ఎంపిపిలు శ్రీరాములు, నాగమణి, ఎంపిటిసి మోతి ఎల్లమ్మ, ఉప సర్పంచి రవి, మండల కన్వీనర్ వీరేష్, కోకన్వీనర్ హనుమయ్య, సచివాలయ కన్వీనర్ ఈరన్న, సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, నాయకులు లక్ష్మి నారాయణ, శ్రీధర్, గోవిందు, మాజీ ఎంపిటిసి కిషోర్, దీపక్ పాల్గొన్నారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'లో పాల్గొన్న మంత్రి

దోషులను కఠినంగా శిక్షించాలి

- వేలాది మందితో శాంతియుత ర్యాలీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మణిపూర్ హింస కాండపై 'సిట్' ఏర్పాటు చేసి దోషులను చట్టపరంగా శిక్షించి, దళిత, గిరిజన, ముస్లిం, మైనార్టీ, క్రైస్తవులకు భద్రత కల్పించాలని నాయకులు కోరారు. మణిపూర్‌లో కుకీ తెగ ప్రజల ప్రాణాలపై, మానాలపై, ఆవాసాలపై, ప్రార్థన మందిరాలపై కొనసాగిస్తున్న హింసకాండను నిరసిస్తూ మంగళవారం పట్టణంలో వేలాది మంది దళిత, క్రైస్తవులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కలగొట్ల రోడ్డు ఎంబి చర్చి దగ్గర నుంచి ప్రారంభమైన ర్యాలీ సిఎస్ఐ చర్చి ఫాదర్ చిన్న బాబు, ఎంబి సీయోను చర్చి పాస్టర్ పిఎం.ఆశీర్వాదంలు ప్రార్థన చేసి ప్రారంభించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ సర్కిల్, గాంధీనగర్, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. కమిటీ కన్వీనర్, ఎంబి టెరిటోరియల్ డైరెక్టర్ నందవరం బండారి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ర్యాలీ, ఆందోళన చేపడుతున్న సమయంలో భారీగా వర్షం కురిసినప్పటికీ సడలకుండా కదం తొక్కుతూ.. ప్లకార్డులను ప్రదర్శిస్తూ ముందుకు సాగారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎంబి టెరిటోరియల్ డైరెక్టర్ కదిరికోట అనిల్ కుమార్, క్రిస్టియన్ అసెంబ్లీ చర్చి పాస్టర్ హెబినేజర్ పవిత్రన్, ఆర్‌సిఎం చర్చి ఫాదర్ చిన్నప్ప, పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యోహాను, పాస్టర్లు ఎలీషా, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, రూబెన్, జాన్ సామ్యూల్, గుడికల్లు బాలసుందరం, ఎం.లాజరస్, ఆశేర్ భూషణ్, అడ్వకేట్ ఎస్.ఆనంద్, ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ ఛైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, జమాతే ఇస్లామిక్ హిందా నాయకులు చాంద్ బాషా, లాల్ కోట ఖదిర్ బాష, ముల్లా ఇస్మాయిల్, అడ్వకేట్ ఎం.హిజ్కియా, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, కొమ్మినేని భోజరాజు, కదిరికోట

ఎన్ఆర్ఐకి సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

ఎన్ఆర్ఐ నగేష్ కాకుబాళ్‌ను సన్మానిస్తున్న నాయకులు

పట్టణంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ నగేష్ కాకుబాళ్‌ను ఆదోని జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ మాట్లాడారు. పట్టణంలో గత కొద్ది నెలలుగా ఎంతోమంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు, సంతానలేమి సమస్య ఉన్న వారికి, గుండె, కిడ్నీ సంబంధిత రోగులకు వైద్యం అందిస్తున్న ఎన్ఆర్ఐ నగేష్ కాకుబాళ్ సేవలు అద్భుతమని కొనియాడారు. ఉచిత వైద్య శిబిరాలు ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్నాయని తెలిపారు. పట్టణంలో గత కొద్ది సంవత్సరాలుగా ఆదోనిలో సేవా కార్యక్రమాలు కుంటుపడ్డాయని చెప్పారు. నరేష్ కాకుబాళ్‌ను ఆదర్శంగా తీసుకొని పట్టణంలో ఉన్న వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, ఇతర ఎన్ఆర్ఐలు ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. అనంతరం నగేష్ కాకుబాళ్ మాట్లాడారు. గతంలో మంచి కార్యక్రమాలు చేస్తే 10 మంది మిత్రులు తయారయ్యేవారని, ఇప్పుడు శత్రువులు తయారవుతున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో 10 మంది మిత్రులు వచ్చి సన్మానం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఇలాంటి వారు తోడుంటే మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. తనను సన్మానించిన ఆదోని జిల్లా సమితి నాయకులను ధన్యవాదాలు తెలిపారు. ఆదోని జిల్లా సమితి నాయకులు సయ్యద్ వసీమ్ సాహెబ్, కుబేర స్వామి, అస్లాం, సత్యనారాయణ గుప్తా, గౌస్, సంతేకుడ్లూరు నాగరాజు, జావేద్, శివకుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ మొండిబకాయిల వసూళ్లకు శ్రీకారం

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని నగరడోనా గ్రామంలో విద్యుత్ మొండి బకాయిలను ట్రాన్స్‌కో ఎఇ ఉల్లిగన్న ఆధ్వర్యంలో మంగళవారం వసూలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొండి బకాయిలు వసూలు చేసే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ బకాయి ఉన్న ప్రతి ఒక్కరూ వెంటనే చెల్లించాలని కోరారు. బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తే కేసులు నమోదు చేయడంతో పాటు, మీటర్లను తొలగిస్తామని హెచ్చరించారు. లైన్‌మెన్ సత్తార్, బాష పాల్గొన్నారు.

'మణిపూర్' నిందితులపై చర్యలు తీసుకోవాలి

- మణిపూర్ అల్లర్లకు కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

- వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్

ప్రజాశక్తి - దేవనకొండ

గత మూడు మాసాలుగా మణిపూర్‌లో జరుగుతున్న హింస, అల్లర్లు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో హింసకాండను నిరసిస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు వ్యకాస, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యకాస మండల నాయకులు యూసుఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడు నెలలుగా మణిపూర్ మండిపోతున్నా ప్రధానమంత్రి, కేంద్ర పెద్దలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. మణిపూర్‌లో హింసకాండకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. మహిళలను వివస్త్రలను చేసి, పురుషులపై, చిన్న పిల్లలపై దాడులు చేస్తూ, హత్యలు చేస్తున్నా అల్లర్లను నిలువరించే చర్యలు తీసుకుపోకపోవడం కేంద్ర ప్రభుత్వ బాధ్యతరాహిత్యమని విమర్శించారు. మతోన్మాదులు, గిరిజన సంపదపై కన్నేసిన పెట్టుబడిదారుల లాభాపేక్ష ఫలితంగా అల్లర్లు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యంపై జరుగుతున్న ఈ దాడిని అందరూ ఖండించాలని కోరారు. భవిష్యత్తులో ఇది మణిపూర్‌కే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా ప్రణాళికబద్ధంగా మతోన్మాదులు ఇలాంటి చర్యలకు పూనుకుంటారని తెలిపారు. మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారాలకు పాల్పడిన వారిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు రమేష్, పల్లెదొడ్డి నాగేష్, మహేంద్ర, పెద్దయ్య, రాము, కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

నిరసనలో మాట్లాడుతున్న వీరశేఖర్

నంచర్లలో ప్యాసింజర్ రైళ్లను నిలపండి

- డిఆర్ఎంకు గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి - చిప్పగిరి

గతంలో మాదిరిగానే తమ గ్రామంలో ప్యాసింజరు రైళ్లను నిలపాలని మండలంలోని నంచర్ల గ్రామస్తులు గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) మనీష్ అగర్వాల్‌కు విన్నవించారు. మంగళవారం డబ్లింగ్ పనుల్లో భాగంగా పునరుద్ధరించిన నంచర్ల (మల్లప్ప గేటు) స్టేషన్ నూతన భవన ప్రారంభోత్సవానికి గుంతకల్లు డిఆర్ఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్టేషన్ భవనం ప్రారంభోత్సవం పూర్తయిన తర్వాత వైస్ ఎంపిపి నరసింహులు, సర్పంచి భీమా, టిడిపి నేత, మాజీ ఎంపిటిసి శివలింగప్ప ఆధ్వర్యంలో గ్రామస్తులు డిఆర్ఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో తమ గ్రామంలో ఉన్న స్టేషన్ మీదుగా యశ్వంత్ పూర్ - విజయవాడ, హుబ్లీ - విజయవాడ, గుంతకల్లు - కాచిగూడ, గుంతకల్లు - డోన్ - కర్నూలు ప్యాసింజరు రైళ్లు ఆగేవని తెలిపారు. గ్రామస్తులు ఆయా ప్రాంతాలకు ప్రయాణించేందుకు ఈ ప్యాసింజరు రైళ్లు ఉపయోగపడేవన్నారు. కరోనా సమయంలో రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ ప్యాసింజర్ రైళ్లను నిలిపివేశారన్నారు. తాము సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే తప్పనిసరిగా గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు వెళ్లాల్సి వస్తోందన్నారు. డబుల్ లైన్ పనులు పూర్తయిన నేపథ్యంలో తమ గ్రామ స్టేషన్‌లో గతంలో నిలిచే ప్యాసింజర్ రైళ్లను యథావిధిగా నిలుపుదల చేయాలని కోరారు.

చిరుజల్లులకే కారుతున్న నూతన పాఠశాల భవనం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన దుస్థితి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనం చిన్న పాటి చిరుజల్లులకే కారుతుండడం నాణ్యత లోపానికి నిదర్శనం. నాలుగు రోజులుగా కురుస్తున్న తేలిక పాటి వర్షం వల్ల రెండస్తుల భవనంతో పాటు కింది భాగంలో కూడా నీరు కారుతూ ఇబ్బందులకు గురి చేస్తోంది. మంగళవారం విద్యార్థి సంఘాల పిలుపు మేరకు పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఈ నేపథ్యంలో పాఠశాల నూతన భవనం కారుతుండగా ప్రజాశక్తి క్లిక్‌మనిపించింది. నాబార్డు కింద ప్రభుత్వం నుంచి సుమారు రూ.4.32 కోట్లతో 24 పాఠశాల గదులను నిర్మించి ప్రారంభించి 5 నెలలు కాకముందే పాఠశాల రెండు ఫ్లోర్‌లు, వరండా భాగం కారుతుండడం పలు విమర్శలకు తావిస్తోంది. పాఠశాల కారుతుండ డంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య స్పందించారు. ఆయన మాట్లాడుతూ... ఈ విషయంపై ఎన్ని సార్లు కాంట్రాక్టర్ కరుణాకర్ రెడ్డికి, ఇంజినీర్ మొయినుద్దీన్‌కు చెప్పినా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఈ ఘటనపై కాంట్రాక్టర్ కరుణాకర్ రెడ్డిని, జెఇఇ మొయినుద్దీన్‌ను వివరణ కోరగా... జాయింట్ల వద్ద కచ్చితంగా లీకు ఉంటుందని తెలిపారు. అందులోను రెండు భవనాల క్రాస్ వద్ద ఈ సమస్య సహజమని చెప్పారు. నూతన పాఠశాల నూతన భవనం కారుతుండడం నాణ్యత లోపమని, దీనిపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాఠశాల భవనంలో ఆగిన నీరు

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని పిల్లిగుండ్ల గ్రామంలో విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు పానగల్లు వెంకటేష్ మంగళవారం ఉదయం బయట ఉన్న విద్యుత్ స్తంభానికి ఎద్దును కట్టేశారు. ఆ సమయంలో గ్రామంలో విద్యుత్ లేదు. సుమారు 9 గంటల సమయంలో ఎద్దు కిందపడి గింజుకుంటూ ఉండడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే ఆ ఎద్దు దగ్గరికి వెళ్లే ప్రయత్నం చేశారు. వారందరికీ భూమి నుంచి షాక్ రావడంతో వెంటనే కొంతమంది వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేశారు. ఎద్దును కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే ఎద్దు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన బంద్ ఆలూరు మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు మునిస్వామి, టిఎన్ఎస్ఎఫ్ తాలూకా ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. నాడు పాదయాత్రలో అనేక మాయమాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత హామీల ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అధికారంలోకి రాగానే ప్రతేడాది డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని హామీఇచ్చిన జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడం లేద. విమర్శించారు. విద్యార్థులకు చదువులు చెప్పే ఉపాధ్యాయులు కరువయ్యారన్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా, విద్యార్థులు బయట కొనుక్కొని చదువుకునే పరిస్థితిని తెచ్చారని చెప్పారు. ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు దుర్గ నాయక్, వీరాంజి, ఆదిత్య, దుర్గా నాయక్, రాజశేఖర్, పవన్, సుంకప్ప, ఉపేంద్ర, ఇమ్మానుయేల్, వీరాంజనేయులు, సూరి, భరత్, నరసింహ, వివేక్ యాదవ్, వినయ్, హాయజ్, జుబేర్, ఉమేష్, చిరంజీవి, రియాజ్ పాల్గొన్నారు. **దేవనకొండ** పట్టణంలో టిఎన్ఎస్ఎఫ్, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ఆందోళన చేశారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య, మండల అధ్యక్షులు బాలరంగుడు, ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధు, భాస్కర్, నరేష్, నవీన్, వసంత పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఎఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షు లు ఈరేష్, ఎఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, టిఎన్ఎస్ఎఫ్ తాలూకా కార్య నిర్వాహక కమిటీ కార్యదర్శి హనుమంతు, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు షేక్ అల్లబకాష్, జయకృష్ణ, హరికృష్ణ, రామాంజనేయులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నిల్సన్, బాబు పాల్గొన్నారు.

దేవనకొండలో బంద్ చేపడుతున్న నాయకులు

ఇనాం భూములు హక్కుదారులకే చెందాలి

- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ

ప్రజాశక్తి - కోసిగి

మాట్లాడుతున్న దండు వీరయ్య మాదిగ

రాష్ట్రంలో ఉండే ఇనాం భూములు హక్కుదారులకే చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం కోసిగిలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దండు వీరయ్య మాదిగ హాజరయి మాట్లాడారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో 150 ఏళ్ల క్రితం బ్రిటీష్ ప్రభుత్వం కులవృత్తులు చేసే వారికే ఇనాం భూములు అందజేసినట్లు తెలిపారు. 1956లో నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భూములన్ని కూడా కొల్లగొట్టారన్నారు. ఆ భూములన్నీ నేడు రూ.కోట్ల విలువ చేస్తాయని, ఆ భూములన్నీ అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేలో విచారణ చేసి ఓల్డ్ ఆర్ఎస్ఆర్‌లో ఎవరి పేర్లు ఉంటాయో వారి పేర్ల మీదే భూములను అందజేయాలని కోరారు. అనంతరం నూతనం కమిటీని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా ఎస్.మాణిక్యరాజు, సలహాదారులుగా బి.సొట్టయ్య, మండల అధ్యక్షులు ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కర్రెప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ అయ్యప్ప, కోశాధికారి రాజేష్, ఉపాధ్యక్షులుగా దుబ్బయ్య, ప్రకాష్, సజ్జలగుడ్డం నరసింహులు, సన్నకి ఈరన్న, సహాయ కార్యదర్శులుగా పెద్ద యల్లప్ప, హారనో, వందగల్లు కర్రయ్య, జుమ్మలదిన్నె పౌలు, మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మానవ మృగాలను ఉరితీయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ప్రజాశక్తి-ఆలూరు

మణిపూర్‌లో ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన మానవ మృగాలను ఉరితీయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య కోరారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడారు. మణిపూర్ ఘటన యావత్ భారతదేశం ఉలిక్కిపడేలా చేసిందని తెలిపారు. మణిపూర్ ముఖ్యమంత్రి, కేంద్రంలోని నరేంద్ర మోడీ చూసీచూడనట్లు వ్యవహరిస్తూ విదేశాలు తిరుగుతున్నారని మండిపడ్డారు. ముగ్గురు గిరిజన మహిళలను పోలీసుల ముందే ఊరేగించినా నెలన్నర తర్వాత ఎఫ్ఐఆర్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు నోరు మెదపకపోతే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్లు అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, రైతు సంఘం మండల నాయకులు హోతూరప్ప, మునిస్వామి, దుర్గ నాయక్, పులి రంగన్న, రామాంజనేయులు, ఎర్రి స్వామి, నాగరాజు, ఓబులేసు పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలో రాస్తారోకో చేపట్టారు. సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం నాయకులు మబ్బు ఆంజనేయ, సిపిఐ నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, రెక్కల గిడ్డయ్య, రామాంజనేయులు, అమరేష్, పింజరి బాష, లక్ష్మన్న పాల్గొన్నారు. **ఆస్పరి**లో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, రామాంజిని, ఉరుకుందప్ప, హనుమంతు, చంద్ర, నాగరాజు, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఈశ్వర్, అంజి, కల్యాణ్, అంజినయ్య, రామాంజిని పాల్గొన్నారు.

ఆలూరులో మాట్లాడుతున్న గిడ్డయ్య

'జగనన్న సురక్ష' పేదలకు అండ

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపి ప్రభుత్వం చేపట్టిన 'జగన్న సురక్ష' పేదలకు అండగా నిలుస్తోందని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 27, 28, 29వ వార్డుల్లోని సచివాలయంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఆదాయ, కుల, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, రైస్ కార్డు, జనన సర్టిఫికెట్, ఫ్యామిలీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలి పోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితోనే 'జగనన్న సురక్ష' చేపట్టినట్లు తెలిపారు. **ఆస్పరి** మండలంలోని బినిగేరి గ్రామంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఎంపిడిఒ రాణెమ్మ, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రీ ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. సర్పంచి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు వీరేష్, నబిసాబ్, విఆర్ఒ ఉమాదేవి పాల్గొన్నారు. **కౌతాళం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని ప్రజలకు అందించడంలో సేవకులుగా సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ఎంపిపి అమ్రేష్, ఎంపిడిఒ సుబ్బరాజు కోరారు. మంగళవారం సచివాలయం -1, 2లలో సర్పంచి పాల్ దినకరన్ అధ్యక్షతన 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయడం లేదన్నారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని ఆదేశించారు. వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ఉప సర్పంచి తిక్కయ్య, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, వైసిపి నాయకులు చౌదరి బసవరాజ్, అబ్దుల్ సమద్, వడ్డే రాముడు, అవతారం, అనిల్, నర్సప్ప, ధర్మన్న, ఉప్పలప్ప, రమేష్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో సచివాలయం-1 పరిధిలో జగనన్న సురక్ష నిర్వహించారు. ఎంపిడిఒ నగేష్ లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్‌కు సంబంధించి గోడపత్రికను విడుదల చేశారు. ఎఒ బాబు భాస్కర్, పంచాయతీ కార్యదర్శి రంగనాయకులు, సిబ్బంది సతీష్, జెసిఎస్ కన్వీనర్ మనోహర్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్లు ఉస్మాన్, నదీముల్లా పాల్గొన్నారు. **కోసిగి** మండలంలోని సాతనూరు, చిర్తనకల్లు గ్రామ సచివాలయాల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపి ఈరన్న, వైసిపి మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్, తహశీల్దార్ రుద్రగౌడ్ ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. నాడిగేని నాగరాజు, జగదీష్ స్వామి, చిర్తనకల్లు సర్పంచి పాటిల్ ఈరన్న, గానిగి వీరస్వామి, సోమేష్, విజయ్ భాస్కర్, కురువ చంద్ర, దేవదాసు, విశ్వనాథ్ స్వామి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

కౌతాళంలో ధ్రువపత్రాలను అందజేస్తున్న నాయకులు

ఆస్పరిలో పత్రాలు అందజేస్తున్న ఎంపిడిఒ రాణెమ్మ

CHANGE OF NAME

By this deed I, the under-singed **P.AMBIKESH** (NEW NAME), Previsouly called **AMBISEKA.P** (OLD NAME), S/o. TAYAPPA, resident of H.No. 1-238-1, Kachapuram Village, Mantralayam Mandal, Kurnool District, Andhra Pradesh.

IN THE COURT OF HON'BLE II ADJ, KURNOOL AT : ADONI IA 155/23 IN OS.NO 9/2014

Between :
BANDA SREENIVASULU
...Petitioner/Plaintiff
And
BANDA SREE RAMULU & OTHERS.
...Respondents/Defendants

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా నా యొక్క క్లైయింట్స్ Petitioner/Plaintiff అయినా మేము ఆదవాని IIADJ, Court Adoni నందు IA 155/23 వేసినారు. ప్రతివాదులు అయినా D6 Banda Lakshmi, D7 Banda Gopinath D8 Banda Sainath అందరూ పై కోర్టు నందు మీరు 28 -08 -2023 తేదీ ఉదయం 10-30 గంటలకు మీరు కానీ మీ వకీల్ కానీ హాజరు కావలెను. అట్లు కానీ యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 28 -08-2023

M.K. Gururaja rao
Advocate,
Yemmiganuru.

మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి యస్. బి. అంజాద్ బాషా, చిత్రంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

సాగుకు మోత

- వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మోటర్లు
- జిల్లాలో సాగుతున్న సన్నాహాలు
- నగదు బదిలీపై రైతన్నల్లో ఆందోళన

సాగుకు విద్యుత్ బిల్లుల మోత మోగనుంది. ఇప్పటి వరకూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం ఉండగా దాని స్థానంలో వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు బిగించి బిల్లు లను రైతుల ఖాతాల్లో నగదు బదిలీ ద్వారా వేస్తామని ప్రభుత్వం చెబుతోంది. నంద్యాల జిల్లాల్లో సన్నాహాలు సాగుతు న్నాయి. దీంతో నగదు బదిలీపై రైతన్నల్లో ఆందోళన నెలకొంది...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

విద్యుత్ సంస్కరణల అమల్లో భాగంగా వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ప్రయోగాత్మకంగా చేపట్టిన జిల్లాల్లో ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి చేసిన ప్రభుత్వం తాజాగా నంద్యాలలో జిల్లాలో మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,97,166 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. 16,500 మంది కొత్త కనెక్షన్లకు దరఖాస్తు చేసుకొన్నారు. వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి 2.5 ఎంయుల విద్యుత్తు వినియోగం అవుతోంది. పంటల సాగు సమయంలో నిత్యం 3.8-4.5 ఎంయు వరకు అవసరం అవుతోంది. యూనిట్‌కు రూ.6.59 చొప్పున ప్రతి నెలా ఉమ్మడి జిల్లాలో రూ.75.18 కోట్లు వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్తు బిల్లులు ప్రభుత్వం పంపిణీ సంస్థలకు అందిస్తోంది. ఇకపై వ్యవసాయ

మోటర్లుకు విద్యుత్ మీటర్లు బిగించి వాటికి వచ్చే బిల్లులను రైతు ఖాతాలో జమ చేస్తామని చెబుతోంది. దీనిలో భాగంగా ఇప్పటికే 1.97 లక్షల కనెక్షన్ల రైతుల దగ్గరకు వెళ్లి అంగీకార పత్రంలో సంతకం చేయించుకుని ఆధార్, పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్సులను తీసుకున్నారు. మీటర్లు బిగించిన అనంతరం ఏజెన్సీ ద్వారా విద్యుత్ వినియోగానికి సంబంధించి మీటర్లు రీడింగ్ నమోదు చేసి బిల్లులు రైతులకు అందిస్తారు.

ఈ మోటర్ల నగదు బదిలీతో ఇప్పటి వరకు ఉన్న వ్యవసాయ మోటర్లకు ఉచిత విద్యుత్ అటకెక్కుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వివిధ రకాల మెట్ట పంటలతోపాటు కాలువల ద్వారా సాగుకు సకాలంలో నీరు అందని ఖరీఫ్, రబీ వరి మాగాణులకు మోటర్ల ద్వారానే రైతులు నీరు అందిస్తారు. ఆయిల్ ఇంజన్లు లాంటివి ఉపయోగించి నీటి తడులు ఇవ్వాలంటే డీజిల్, ఇంజన్ బాడుగకు తెచ్చుకుని రూ.వేల ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఉచితంగా విద్యుత్ అందిస్తుండటంతో పంట తడులకు నీరు అందించడానికి రైతులకు వెసులుబాటుగా ఉంది. వచ్చిన బిల్లు మొత్తాన్ని రైతు ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

మళ్లీ మంగళమేనా?

ఇప్పటి వరకు జరిగిన నగదు బదిలీ వ్యవహారాలను పరిశీలిస్తే భవిష్యత్లో ఉచిత విద్యుత్తుకు మంగళం పాడేందుకే వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెడతానికి ప్రభుత్వం పూనుకుందనే ఆరోపణలు వినవస్తున్నాయి. "బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ముందుగా చెల్లించండి తర్వాత వడ్డీ రాయితీలు రైతు బ్యాంకుఖాతాల్లో జమ చేస్తాం. పూర్తిగా చెల్లించి గ్యాస్ సిలిండర్ కొనుక్కోండి తర్వాత వినియోగదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తాం." ఇలా చెప్పిన ప్రభుత్వాలు తర్వాత పూర్తి స్థాయిలో చెల్లించకుండా ఆరకొరగానే చెల్లింపులు చేస్తున్నాయి. సిలెండర్ సబ్సిడీ కేవలం రూ.41కి పడిపోయింది. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని చూస్తే వ్యవసాయ విద్యుత్తుకు చెల్లించే రాయితీకి భవిష్యత్లో కోతలు పెట్టే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మణిపూర్‌లో హింసకు మతోన్మాద శక్తుల ప్రోత్సాహం

- కొనసాగుతున్న నిరసనలు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

మణిపూర్‌లో హింసకు మతోన్మాద శక్తులు ప్రోత్సాహం ఇస్తున్నాయని సిపిఎం, సిఐటియు నాయకులు ఆరోపించారు. కుకీ మహిళలను వివస్త్రను చేసి సామూహిక అత్యాచారం చేయడాన్ని యావత్ భారతదేశం ఖండిస్తోందని, మణిపూర్‌లో జరిగిన ఘటనను నిరసిస్తూ మంగళవారం నాడు సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సున్నిపెంట బస్టాండ్ సెంటర్‌లో ప్లేకార్డులు,బ్యానర్లు చేతబూని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు శ్రీశైలం మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు అధ్యక్షత వహించగా, సిపిఎం నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.చిన్న మారెన్న, సిపిఎం నాయకులు నాగ సైదయ్య, మండల శాఖ కార్యదర్శి మల్లికార్జునలు పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితులు ఇంతలా దిగజారి పోయిన బిజెపి ఇంకా అటువంటి ముఖ్య మంత్రిని కాపాడేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. మణిపూర్ అల్లర్లపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించేందుకు 75 రోజులు పట్టిందన్నారు. ఇప్పటికైనా మహిళలను అగౌరపరిచే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హమాలీ వర్కర్స్ యూనియన్ నుండి నాగేశ్వరరావు, వెంకటేష్, పొలయ్య, మనీ,ఆవులయ్య, చిన్న ప్రతాప్, నాగరాజు, గాలయ్య,గంగులు, వెంగయ్య, రామ్జి నాయక్, హనుమంతరెడ్డి, మనోహర్, వెంకటేష్, శ్రీను, రంగస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రాము, జెడ్డా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల :** మణిపూర్ ఘటనను ఖండిస్తూ నంద్యాల కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.ప్రసాద్, జె.సుధాకర్‌లు మాట్లాడుతూ మణిపూరో అల్లర్లను,గొడవలను కేంద్రం అణచి వేయాలని కోరారు. యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.ఐజయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి సిహెచ్. బాలస్వా మి, కె. రామకృష్ణుడు, పి.గోపాల్,ఎం. వెంకటేశ్వర్లు,

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

ఎం.జూన్సన్ ,టీ అరవింద్,ఎం శేకర్, ఎం.శివశం కర్, బి. పి. వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని పెట్రోల్ బంక్ కూడలిలో మణిపూర్ సంఘటనకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గానిక్ సెక్రెటరీ శివ బాలకృష్ణ, సిపిఐ నాయకులు శివ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు మానవత్వాన్ని మంటగలిపేలా మణిపూర్ లో కుకీ మహిళలను వివస్త్రను చేసి సామూహిక అత్యాచారం చేయడాన్ని యావత్ భారతదేశం ఖండిస్తున్నదని సిపిఎం సీనియర్ నాయకులు బి రామేశ్వరరావు, మండల కార్యదర్శి డి స్వామన్న, జిల్లా నాయకులు ఏ. రణధీర్ లు అన్నారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని బస్టాండ్ సెంటర్లో నోటికి నల్లగుట్టలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వెంకటేశ్వరరావు, బాలయ్య, బాలయేసు, ఎంసి నారాయణ, రవణమ్మ, ఆంజనేయులు, రంగస్వామి, రామకృష్ణ, శ్రీనివాస గౌడ్ ,సేవా భారతి నాయకులు షర్ఫుద్దీన్, ఆవాజ్ మండల్ నాయకులు సోడా బాషా పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్:** మణిపూర్ రాష్ట్రంలో మహిళలలను నగ్నంగా ఊరేగించిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని, మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను అరికట్టాలని,బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి,రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని సంజీవనగర్ గేట్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూముని శ్రీనివాసులు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, దానం రంగయ్య, రవికుమార్, హుస్సేన్ బాష, ఈశ్వరమ్మ, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయండి

జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై కలిసికట్టుగా చిత్తశుద్ధితో కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి యస్. బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధ్యక్షతన బనగానపల్లె నియోజకవర్గం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి యస్. బి. అంజాద్ బాష, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

నియోజకవర్గం సమస్యలపై సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ సమస్యల పరిష్కారంపై అధికారులకు ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష దిశా నిర్దేశం చేశారు. హౌసింగ్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, జలవరులు, ఆర్ అండ్ బి, ఇళ్ల పట్టాలు, రెవెన్యూ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగ సంస్థలు ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యం, విద్య, స్త్రీ సంక్షేమం తదితర శాఖల పురోభివృద్ధిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహించి పర్యవేక్షించాలని సూచించారని తెలిపారు. ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలపై ఎమ్మెల్యే సూచించిన అంశాలను నోట్ చేసుకొని నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని శాఖలకు సంబంధించిన పనుల గురించి సుదీర్ఘంగా చర్చించి సమస్యలకు పరిష్కారం తీసుకొచ్చామన్నారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన సచివాలయాలు, ఆర్బికేలు, హెల్త్ క్లినిక్స్ తదితరాలను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను సూచించారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు కోరిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి పనులను ప్రాధాన్యత పరంగా పూర్తి చేయాలన్నారు. అసైన్మెంట్ భూ పంపిణీ, ఇళ్ల పట్టాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ మాట్లాడుతూ భూ సమస్యలన్నీ రెవెన్యూ రికార్డుల మేరకు ఆన్లైన్ ద్వారా నిశితంగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఎస్సార్ బీసీ పరిధిలో బోగస్ పట్టాలు మంజూరు చేసిన వాటిపై పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే సూచించిన మేరకు మైనింగ్ ప్రాంతాల్లో మతదేహాల పూడ్చివేతకు అవసరమైన మట్టి తరలింపుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. జల జీవన మిషన్ కింద మంజూరు చేసిన 79 పనుల్లో 18 పనులు పూర్తయ్యాయని మిగిలినవన్నీ వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య హౌసింగ్ పీడీ భాస్కర్ నాయుడు, డిపిఓ మంజుల వాణి, పంచాయతీ రాజ్ ఈఈ రామకృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ మనోహర్, ఆర్అండ్‌బి ఎస్‌సి శ్రీధర్ రెడ్డి, ఆర్డీవోలు వెంకటరెడ్డి, శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ డిఈశ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంత్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, అన్ని శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతార్...

- కోల్డ్ స్టోరేజీల్లోనే ఎండు మిర్చి విక్రయాలు
- మిర్చి రైతుల గిట్టుబాటుకు గండి
- వ్యాపారులు మధ్య దళారుల కుమ్మక్కు...
- అమ్మకాలు లేక మార్కెట్ యార్డ్ వెలవెల...
- యార్డు అధికారులు, విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో మిర్చి అమ్మకాలు బట్టబయలు

కోల్డ్ స్టోరేజ్‌లో విక్రయాలు నిర్వహిస్తున్న వ్యాపారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎండు మిర్చి క్రయవిక్రయాలకు వ్యాపారాలు, కోల్డ్ స్టోరేజ్ గోదాముల యాజమాన్యాలు గండి కొడుతున్నారు. వ్యాపారాలు, దళారులు కుమ్మకై రైతులకు రావాల్సిన గిట్టుబాటు ధరకు గండికొడుతున్నారు. రైతు లకు గిట్టుబాటు ధర లేకుండా వ్యాపారులకు ఇష్టమొచ్చిన ధరకే కొనుగోలు చేస్తున్నారు. మిర్చి మార్కెట్ యార్డ్‌లో జరగాల్సిన వేలంపాటలు కోల్డ్ స్టోరేజ్‌లలో క్రయ, విక్రయాలు జరుగుతుండటంతో మిర్చి మార్కెట్ యార్డ్ వెలవెలబోతుంది. కోల్డ్ స్టోరేజ్‌లలో మిర్చి క్రయవిక్రయాలు జరుపకూ డదని, మార్కెట్ యార్డులోనే జరుపాలని జిల్లా కలెక్టర్ మార్కెట్ యార్డ్, అధికారులకు, వ్యాపారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో మార్కెట్ యార్డ్ అధికారులు, విజిలెన్స్ అధికారులు మిర్చి కోల్డ్ స్టోరేజ్‌లను ఇటీవల అకస్మిక తనిఖీలు నిర్వహిం చినప్పుడు పలు కోల్డ్ స్టోరేజ్‌లలో వేలాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ సందర్భంగా క్రయ విక్రయాలు జరుపకూడదని చెప్పినప్పటికీ కలెక్టర్ ఆదేశాలను బేఖాతార్ చేస్తూ మిర్చి కొనుగోళ్ల కొనసాగిస్తున్నారు. సోమవారం కూడా అయ్యాలూరు మెట్ట ఏరియాలో ఉన్న పలు కోల్డ్ స్టోరేజ్‌లలో వ్యాపారులు యాథేచ్ఛగా క్రయవిక్రయాలు కొనసాగించారు.

విక్రయాలు లేక వెల వెల పోతున్న మిర్చీ మార్కెట్ యార్డ్

కళాశాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హాస్టల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని ఇఎస్‌సి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిరంజన్ జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 8 కోట్ల రూపాయలతో నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ భవన నిర్మాణ పనులు ప్రారంభించారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగునర్ర సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ నిర్మాణ పనులు చేపట్ట లేదని మండిపడ్డారు. పాలిటెక్నిక్ చదవడానికి దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ లేక దగ్గరలోని ప్రైవేట్ హాస్టల్లో నెలకి రూ.4000కట్టి హాస్టల్లో ఉంటున్నారని అన్నారు. వెంటనే ఆ కళాశాల హాస్టల్ పనులు పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇస్మాయిల్,అఖిల్, మహేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ద్వారా జూన్,జూలై, 2023 లో జరిగిన పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదల అయ్యాయి.ఈ ఫలితాలను https://apopen-school.ap.gov.in/ నుండి పొందవచ్చునని జిల్లా విద్యాశాఖాధికారి కె. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ఫలితాలు 932 విద్యార్థులకు గాను 407 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించా రన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 43.67 శాతం ఉతీర్ణత సాధించారని, పదవ తరగతి ఫలితాలు 658 విద్యార్థులకు గాను 283 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 43.01శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిఈఓ పేర్కొన్నారు.

వర్షానికి నేలకూలిన మట్టిమిద్దే..

- తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని బొల్లవరం గ్రామంలో ఓ మట్టి మిద్దె నేల కూలింది. ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పింది. చిన్నమ్మ అనే మహిళ సోమవారం రాత్రి ఇంటిలో నిద్రిస్తుండగా మట్టి పెల్లలు పడడంతో అప్రమత్తమైన మహిళ మంచాన్ని వేరే చోటికి మార్చాలని అంతలోనే మిద్దెలో కొంత భాగం నేల కూలినట్లు పేర్కొన్నారు. మిగతా భాగం కూడా కూలె ప్రమాదం ఉందన్నారు. గత నాలుగు ఐదు రోజుల నుంచి పడుతున్న వర్షం కారణంగా నేలకూలినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని బాధితులు కోరారు. సంఘటన స్థలాన్ని స్థానిక గ్రామ వీఆర్వో చలమయ్య పరిశీలించారు. విషయాన్ని తహసిల్దార్ దృష్టికి తీసుకొని వెళ్తాం అన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు

గడప వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మహానంది

ప్రజల గడప వద్దకే పథకాలు చేరుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సీతారామాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్‌కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొనగా సర్పంచి తేజస్విని,ఎంపిపి బుడ్డారెడ్డి యశస్విని, బుడ్డా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యములోని రాష్ట్రంలో ఉందన్నారు. ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం గ్రామ రైతులకు ప్రభుత్వ సబ్సిడీ క్రింద మంజూరు అయిన ఐదు కేజీల గడ్డి గింజలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర రెడ్డి,సర్పంచ్ తేజస్విని, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తహసిల్దార్ జనార్ధన్ శెట్టి, ఎంపీడీవో శివ నాగజ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **నారాయణపురం గ్రామంలో .. బండి ఆత్మకూర్:** మండలంలోని నారాయణపురంలో సర్పంచి ఎండురి సరిత, చిన్నదేవలాపురం సర్పంచ్ ఆవులపాటి మధుసూదన్ చౌదరి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా

మహానంది : ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పరిషత్ అధ్యక్షులు జే రెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిన్న మద్దిలేటి, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పద్మావతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** మండలంలోని శాతనకోట గ్రామంలో సర్పంచ్ జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి మురళీకృష్ణారెడ్డి, తాసిల్దార్ రాజశేఖర్ బాబు, ఎంపీడీవో శోభారాణి, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, పాల్గొని ధృవపత్రాలను అందజేశారు. **ఆళ్లగడ్డ :** జగనన్న సురక్షకు విశేష ఆదరణ లభిస్తున్నదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బసాపురం అబ్దుల్ సలాం అన్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని రెండవ సచివాలయంలో సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అబ్దుల్ సలాం పాల్గొని ధృవపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాయక్ నజీర్, తాహసిల్దార్ షేక్ మొహిద్దిన్, ఏఓ సుధాకర్, ఈఓ నాగేంద్రుడు తో పాటు సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటరీలు పాల్గొన్నారు. **ఓబులంపల్లిలో..** ఓబులంపల్లి గ్రామములో ఎంపీడీవో మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మహబూబ్ ఖాన్, పిఓపిఆర్డి తాహిర్ హుస్సేన్, సర్పంచ్ మౌల ఖాసిం ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీటీసీ నాగ సులోచన, ఉపసర్పంచ్ రవీంద్రా రెడ్డి, గ్రామ వాలంటీర్స్, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో సర్పంచి సిరిగిరి సుజాత అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మాపురం గ్రామం సచివాలయం1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ సుభాన్, డిప్యూటీ తహశీల్దార్ మురళీమోహన్, ఇ ఓ ఆర్ డి నాగేంద్రయ్య, కార్యదర్శి సమత యశోదర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **మిడుతూరు:**మండలంలోని జలకనూరు సుంకేసుల అలగనూరు రోల్లపాడు గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హరిసరత్వం రెడ్డి, సర్పంచ్ ఎల్లయ్య, ఎంపీడీవో జీవన్ రెడ్డి, తాసిల్దార్ ప్రకాష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం: మండల పరిధిలోని చిత్రేణిపల్లె గ్రామంలో సర్పంచి వరలక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మధుసూదన రెడ్డి, తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్ 259 మందికిధ్రువీకరణ పత్రాలను, కౌలు రైతులకు కౌలు కార్డులను పంపిణీ చేశారు. **మిగతా 6లో..**

ఆళ్లగడ్డ : ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న అబ్దుల్ సలాం

పగిడ్యాల మండలంలో..

కెజిబివి, మోడల్ స్కూలలో ప్రవేశాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని కేజీబీవీ మోడల్ స్కూల్ లోని కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు సీట్లు ఖాళీలు ఉన్నాయని ఇంటర్‌లో చేరాలనుకొనే విద్యార్థులు అడ్మిషన్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి కే సుధాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లాలోని గడివేముల, ఆళ్లగడ్డ మిడుతూరు, అవుకు, వెలుగోడు, కొలిమిగుండ్ల, దొర్నిపాడు, ఆత్మకూరు, నంద్యాల లోని కేజీబివి కళాశాలల్లో సీట్లు ఖాళీలున్నాయని టెన్త్ పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

చెరువు గండి పనులకు మరమ్మతులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని శివపురం గ్రామ శివారులో ఉన్న చెరువుకు గండి పడడం జరిగింది. ఈ విషయంపై ప్రజాశక్తి దినపత్రికలో శివపురం చెరువుకు గండి ఆందోళన ఆయకట్టు రైతులు అనే శీర్షిక వెలువడడం విధితమే. స్పందించిన అధికారులు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ గ్రామ పెద్దలు రైతులు కలసి మంగళవారం జెసిబి తో గండి పనులకు మరమ్మతులు చేయించుకున్నారు. దీంతో చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు గండి పనులు పూర్తి కావడంతో తమ పొలాలు నీట మునిగే ప్రమాదం తప్పిపోయిందని రైతులు అన్నారు. అధికారులు స్పందించి రాబోవు రోజుల్లో ఇలాంటి సంఘటన జరగకుండా చెరువులో నీరు లేని సమయంలో చెరువు పూడిక తీత పనులు చేయించి కట్టను బలంగా చేయించాల్సిన అవసరం ఉందని రైతులు కోరారు.

జెసిబి తో పనులు చేస్తున్న దృశ్యం

ఫేమస్ ఫుట్‌వేర్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని స్థానిక పటేల్ సెంటర్ నందు షేక్ అబ్దుల్ రసూల్ ఖాన్ నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఫేమస్ పుట్వేర్ షాపును మంగళవారం ఎమ్మెల్యే ఆర్థర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంకృషితో ఏర్పాటు చేసుకున్న టువంటి పుట్వేర్ షాప్ నుంచి రసూల్ ఖాన్ రోజు రోజుకి అభివృద్ధి చెంది బాగుపడాలని కోరారు. సీనియర్ వైసీపీ నాయకులు తెర పోగు నాగరాజు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సుకూర్మియా,కౌన్సిలర్ ధర్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సగినేలా ఉషనయ్య, తదితరులు పాల్గొన్నారు.

28న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఈనెల 28వ తేదీన ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నల్లకాల్వ తిరుపాలమ్మ అధ్యక్షతన జరగనున్నట్లు ఎంపీడీవో మోహన్ కుమార్ మంగళవారం తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

పద్మావతి నగర్ సొసైటీలో అవకతవకలపై విచారించాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి సొసైటీ నిజమైన సభ్యులకు, బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పద్మావతి నగర్ కెసి కెనాల్ పోరంబోకు భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు.

హెల్త్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - నందికొట్కూరు

పట్టణంలోని సాయిబాబా పేటలోని హెల్త్ సెంటర్‌లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ పి.కిషోర్, అర్బన్ ఎస్ఐ యన్.వి రమణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఫార్మసిస్టు అబ్దుల్లా ప్రభుత్వం అందిస్తున్న మందులను ఇవ్వకుండా హోమియోపతీ మందులు విక్రయిస్తున్నారని ఫిర్యాదు మేరకు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో జె.సి.యస్ కన్వీనర్ అబూబక్కర్, కౌన్సిలర్ మనపాడు అశోక్, పి.శాంతకుమారి, లాలు ప్రసాద్ లు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - మిడుతూరు

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జీఎం రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వ సభ సమావేశంలో వ్యవసాయం, శాశ్వత గృహ నిర్మాణ, తదితరఅంశాలపై సమీక్ష సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

మోడీ పాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడాలి

- ప్రజా సంఘాలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మోడీ దుస్పరిపాలన నుండి రైతులను, శ్రామికులను కాపాడాలని వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా వేదిక పిలుపుమేరకు ఈనెల 30న కార్మిక కర్షక రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఏం నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ మాట్లాడుతూ భారత వ్యవసాయానికి, రైతులకు తీవ్రమైన హాని కలిగించే 3 వ్యవసాయ చట్టాలను, విద్యుత్ సవరణ బిల్లు 2020ని రద్దు చేయాలని, డాక్టర్ స్వామినాథం కమిషన్ సిఫారసు చేసిన విధంగా సమగ్ర పంట ఉత్పత్తి వ్యవసాయానికి 50 శాతం కలిపి చట్టబద్ధ ఎంఎస్‌పి నిర్వహించాలన్నారు. లక్షలాది కార్మికులు దశాబ్దాలపాటు శాంతియుతంగా పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను ప్రయోజనాలను కాలరాసే 4 లేబర్ కోడులను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ప్రజలు చెల్లించిన పన్నులు బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి రుణాలు లక్షలాది కార్మికుల శ్రమశక్తితో అభివృద్ధి లాబతాయంగా నడుస్తున్న ఎల్ఐసి, బిపిసిఎల్, రైల్వేలు, పోర్టులు ఎయిర్పోర్టు, మునగు ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకంగా గౌతమ్ అదాని, ముకేశ్ అంబానీ వంటి అశ్విత కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని అన్నారు. కోల్, ఐరన్, గనులుదేశంలో పుష్కలంగా ఉన్న విశాఖపట్నం స్టీలు ప్లాట్లకు కేటాయించకుండా నష్టాలకు కారణమవుతూ ఆ

గోడ పత్రికను విడుదల చేసి చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

షాకుతో 22వేల ఎకరాలు భూమితో సహా రూ 3 లక్షలు విలువ చేసి వైజాగ్ స్టీల్ ప్లాట్లను కారు చౌకంగా నూరు శాతం అమ్మి వేసి దానికి మోడీ ప్రభుత్వం నిర్ణయిoచిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణ జరిగినప్పుడు ఉద్యోగాలు కల్పన సామాజిక న్యాయంలో కొంత లోటు ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు ఐక్యవేదిక పిలుపు మేరకు ఈనెల 30న విజయవాడ బీపీ సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పీ పకీరు సాహెబ్, రైతు సంఘం నాయకులు బెస్తరాజు, సిఐటియు నాయకులు సి నాగన్న, ప్రజాసంఘాల నాయకులు నారాయణ, శేఖర్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ ని జయప్రదం చేయండి: ఏ ఐ కె ఎస్

పాములపాడు: భారత వ్యవసాయానికి రైతాంగానికి తీవ్రమైన హాని కలిగించే చట్టాలను ఎలక్ట్రిసిటీ బిల్ 2020ని రద్దు చేయాలని పంటలన్నింటికీ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా సమగ్ర పంటను ఉత్పత్తి వ్యవసాయానికి 50 శాతం కలిపి చట్టబద్ధ ఎం.ఎస్.పి నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు బి రామేశ్వరరావు, మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి స్వామన్నలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని రైతు సంఘం కార్యాలయం దగ్గర ఈనెల 30 న విజయవాడలో జరిగే కార్మిక కర్షక రాష్ట్ర సదస్సు పోస్టర్ను ఆవిష్కరించారు. బాల యేసు, ఎస్ఆర్ రమణ, సురేష్, రంగస్వామి పాల్గొన్నారు.

ప్రత్యేక పాతేహాలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

ఆస్థానంలో మాజీ ఎమ్మెల్యే బీసీ ప్రార్థనలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఆస్థానంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పీర్లకు ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. మంగళవారం రాత్రి పట్టణంలోని ఆస్థానంలో హజరత్ అబ్బాస్ పీర్లకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, పూలదట్టిలన పిర్లకు సమర్పించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు నాయకులు అన్వర్ సాహెబ్, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, అబ్బాస్ అలి, అర్షద్,, హమ్మద్ హుస్సేన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడికి స్టీల్ ప్లేట్లు విరాళం

ప్రజాశక్తి - గడివేముల

మండల కేంద్రం గడివేములలో భక్తుల పాలిట కొంగు బంగారమై విశేషంగా విరాజిల్లుతున్న శ్రీ మూల పెద్దమ్మ తల్లి ఆలయానికి మంగళ వారం నాడు ఆత్మకూరుకు చెందిన రమేష్ కళ్యాణి దంపతులు రమేష్ తల్లి దండ్రులైన సింహాద్రి మద్దిలేటి. సింహాద్రి లక్ష్మీదేవమ్మ జ్ఞాపకార్థం 100 స్టీల్ ప్లేట్ల దాదాపు పదివేల రూపాయలువిలువ చేసేప్లేట్లను విరాళంగా ఇచ్చారు. దాతలు రమేష్ దంపతులు ఆలయ అర్చకులు, ఆలయ ధర్మకర్తల సమక్షం లో ప్లేట్లను అందజేశారు. ఆలయ పూజారి నాగ శెన్ను, ధర్మకర్తలు మాచెర్ల,కేశాలు,ఈపూరి పద్మనాభయ్య తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలో మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా గ్రామాలలోని చావిడిలలో పీర్లను కొలువు తీర్చారు. మండల కేంద్రమైన రుద్రవరం లోని మౌలాలి స్వామి చావిడి, చిన్న చావడిలలో మౌలాలిస్వామి తో పాటు పలు పీర్లను కొలువు దీర్చారు. పెద్దచావిడిలో నేడు పీర్లను కొలువు తీర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రమైన రుద్రవరంలో మంగళవారం రాత్రి మద్యసరిగెత్తు నిర్వహించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- విద్యాసంస్థల బంద్ విజయవంతం

- ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

విద్యా రంగ సమస్యలనయ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ బేతంచెర్ల మండలంలో విజయవంతం అయ్యింది. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు బేతంచర్ల పట్టణం, రంగాపురం, సిమెంట్ నగర్, బుగ్గానపల్లి, గురమానుకొండ గ్రామాల్లో పాఠశాలలను,కళాశాలలను బందు చేయించి, అనంతరం కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టలల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందన్నారు. బంద్ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్, భాస్కర్, కార్తీక్ ,విజయ్, ఆదినారాయణ, ప్రసాద్ ,నితీష్, మనోజ్, నందు, నవీన్ ,చక్రి ,మధన్ ,రాజవంశీ శ్యామ్, తేజ , తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం : బంద్ విజయవంతం అయ్యిందని ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఏఐయస్ఎఫ్ నాయకులు జైపాల్,జగదీష్, మహేష్,అఖిల్ అంజి,శ్రీసేఖర్,స్పందన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జాబ్ మేళాలో 41

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ అధ్వర్యంలో డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల(శేషారెడ్డి పాఠశాల) నందు మినీ జాబ్ మేళా నిర్వహించగా మూడు కంపెనీలలో 41 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. ఈ ఉద్యోగ మేళాకు ముఖ్య అతిథిగా బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి మాట్లాడారు. జాబ్ మేళాలో 3 రకాల కంపెనీలు ముందుకు రాగా, ఇంటర్వ్యూకు 130 మంది నిరుద్యోగ యువత హాజరు కావడం జరిగిందన్నారు. వైఎస్‌కే ఇన్ఫోటెక్-10 మంది, లిమిటెడ్ కంపెనీ-11 మంది, డిక్సన్ టెక్నాలజీస్-20 మంది వారి అర్హతలను బట్టి మొత్తం 41 మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలకు సెలెక్ట్ కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ప్రతాప రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - కొత్తపల్లి

ఎక్సరే కార్యక్రమంలో వైద్యాధికారులు

గిరిజన గూడెంలో ఉన్న చెంచులు గ్రామాల్లో ఉన్న ప్రజలు క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయవచ్చని వైద్యాధికారులు వినోద్ కుమార్ దీప నాగవేణి తెలిపారు. మంగళ వారం మండల కేంద్రమైన కొత్తపల్లి గోకవరం గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవా భారతి కర్నూలు జిల్లా అశ్విని హాస్పిటల్ , కర్నూల్ వారి సౌజన్యంతో ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ సంచార ఎక్సరే వాహనమును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచుల కోసం ప్రత్యేకంగా స్వచ్ఛంద సంస్థ వారు ఉచిత ఎక్సరే క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు చెంచులు వైద్యాధికారుల సలహాలు పాటిస్తే క్షయ వ్యాధిని నిర్మూలం చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఈ బాలకృష్ణయ్య, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆసియా బేగం, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య, సిజేవి రవికుమార్, సీనియర్ టీ బి ల్యాబ్ సూపర్వైజర్ సౌజన్య రాణి, హెల్త్ సూపర్వైజర్ సుంకమ్మ పాల్గొన్నారు.

శిక్షణ తర్వాత ఆర్థికంగా ఎదగాలి : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

సర్టిఫికెట్ అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో శిక్షణ తీసుకున్న ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆకాంక్షించారు. మంగళ వారం డోన్ పట్టణంలోని జాడిల ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న బుగ్గన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మూడు నెలలు శిక్షణ తీసుకున్న రెండు బ్యాచ్ ల కు చెందిన 60 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల కు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్లు పాలుట్ల. మీనాక్షి,ఆర్ట్. రమణ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ట్రైనర్లు వెంకటేశ్వర్లు,విగ్నేష్,ఫాతిమా పాల్గొన్నారు.

గడప వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

5వ పేజీ తరువాయి..

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ, పిఆర్ ఏఈ వెంకట రాముడు, ఎంఈఓలు కోటయ్య, ఆలమూరు పశు వైద్యాధికారి నాగ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు :** సచివాలయం 4 పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోని నూతన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభించారు. ఈయన వెంట శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, అంబాలా ప్రభాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైల నియోజవర్గ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ధృవపత్రాలను అందజేశారు. శిల్పా భూమేశ్వర్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు రాజమోహన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. **పాములపాడు :** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గోపికృష్ణ, తాసిల్దార్ రత్న రాధిక సూచించారు. మండలంలోని జూటూరు, వెంపెంట గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జూటూరులో సర్పంచ్ నాయిని సావిత్రమ్మ, వేంపెంట గ్రామంలో సర్పంచ్ మాణిక్యమ్మ అధ్యక్షన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండ వరలక్ష్మి, ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, ఏవో పనిశ్వర్ రెడ్డి, ఏపిఎం అనురాధ, ఏపీవో విమలమ్మ, వైసిపి నాయకులు మద్దిలేటి, మధుసూదన్ రావు, ఉపేంద్ర రమణారెడ్డి ,దానమయ్య, భాస్కర్, అంబయ్య పంచాయతీ కార్యదర్శులు పుల్లయ్య తిప్పన్న ఆయా శాఖల అధికారులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష లక్ష్యమని జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి, నాగంపల్లి సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని శివపురం గ్రామంలో సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్య క్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు మంచి అవకాశం అన్నారు. అనంతరం గ్రామ వాలంటరీల వారిగా అర్హులైన ప్రజలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఏపిఎం పుల్లయ్య, ఎంపీటీసీ శివన్న, మండల కో ఆప్టేడ్ సభ్యులు మహమ్మద్ గౌస్, డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న, వ్యవసాయ అధికారి మహేష్, ఏపీవో రేష్మ, ఎంఈఓ శ్రీరాములు, పంచాయతీరాజ్ రామచంద్రయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు మండలంలో..



మిడితూరు మండలంలో..

కొత్తపల్లి మండలంలో..

రుద్రవరం మండలంలో..

పాములపాడు మండలంలో..

విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలి

ప్రజాశక్తి-డోన్

విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రెండవ డోన్ మండల విద్యాశాఖాధికారి రాజేశ్వరి సూచించారు. మంగళవారం డోన్ పట్టణం లోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ప్రైమరీ తరగతుల ఉపాధ్యాయులకు గణితం,జీవశాస్త్రం ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి 2 రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు నిరంతరం సరికొత్త పోకడలతో విద్యాభ్యాసం అందించినచో సర్వతోముఖాభివృద్ధి చెంది మంచి పౌరులుగా మారగలరన్నారు. విద్యార్థులకు బైజూస్ యాప్ ద్వారా టెక్నాలజీ నేర్పాలని,ఐఎఫ్ పి ద్వారా విద్యార్థులలో సజనాత్మకత పెంచే విధంగా కషి చేయాలని కోరారు.జీవశాస్త్రం నకు వెంకటేశ్వర్ గౌడ్,గణితం నకు లక్ష్మీ కాంత రెడ్డి, ప్రైమరీ తరగతులకు ఎల్లరాజు ఆర్పీలుగా వ్యవహరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు రామాంజనేయులు, ఘనమద్దయ్య,వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పాణ్యం

పాణ్యం గ్రామ పంచాయతీ అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఎఐఎఫ్‌బి వనము వేం కటాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామపంచాయతీ ఈవో అనురాధను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. పాణ్యం మూడో వార్డు ఏరియాలో గత 30 సంవత్సరాల నుండి రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న వారికి అనేక రోగాలు వస్తున్నాయని ఎన్నోసార్లు ఈ గ్రామ పంచాయతీ అధికారికి తెలియజేసిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్య తీసుకొని ఆ మూడో వార్డులో సిసి రోడ్డు చేయాలని కోరారు. సుబ్బమ్మ, రమణమ్మ ప్రతాప పాల్గొన్నారు.

నేడు పేరుసములకు ఎమ్మెల్యే రాక

ఇ-ప్రజాశక్తి - సంజామల

మండలంలోని గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొనేందుకు బుధవారం నాడు పేరుసోమలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వస్తున్నట్లు ఎంపీటీసీ డి చిన్నబాబు మంగళవారం తెలిపారు.

గొల్లపేట మెయిన్ రస్తాలు కొత్త బస్టాండ్‌లో పర్యటిస్తారని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

OFFICE OF THE BETHAMCHERLA NAGARAPANCHAYAT
E-PROCUREMENT TENDER NOTICE

The Municipal Commissioner, Bethamcherla Nagarapanchayat, Nandyal Dist. Andhra Pradesh, State, inviting Tenders vide, Tender Notice No.
Roc No. 375/GGMP BTC-1/E1/2023-24, Dated. 25-07-2023 in Bethamcherla Nagarapanchayat.

1. Total No. works : 01 Work under GGMP 2022-23.
2. Total value of works : 20.00 Lakhs under GGMP 2022-23.
3. Name of works : Laying of CC Drain in Bethamcherla in Bethamcherla np.

The First call Bid can Download on AP e-Procurement portal from 26-07-2023 to 09-08-2023 (15:30 Hrs)
Due date for submission of bid 09-08-2023 @ (16:00Hrs)
Bid Opening Date : 09-08-2023 @ (16:30 Hrs)
Please visit **www.apeprocurement.gov.in** portal for further details.
Name & Address of the officers to Contact :
Municipal Commissioner : 9110520903.
Municipal Engineer : 9493704730.

MUNICIPAL COMMISSIONER
Bethamcherla Nagarpanchayat.